
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వారం సాయంత్రానికి 38762 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 77.988 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 350, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.94 9మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ఏపి ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహణ







**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఏపి ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఏపి ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు అంతేకాకుండా తిరుపతి జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ సురేష్, వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అలపాటి విద్యాసాగర్, డి వి రమణ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యవర్గ సభ్యుడు సభ్యత్వ నమోదుకు సంబంధించి శ్రద్ధ వహించాలని ప్రతి డిపార్ట్మెంట్లో ఉద్యోగులు అధికార్ల దగ్గర సభ్యత్వం నమోదు చేయించాలని ప్రతి ఉద్యోగికి మన రాష్ట్ర అధ్యక్షులు దిశా నిర్దేశం చేసిన విధంగా సంఘం గురించి సభ్యత్వం గురించి అవగాహన కల్పించాలని అదేవిధంగా ఎన్‌జిఓ సమాచార పత్రిక మన అధికార మాసపత్రిక అని ప్రతి ఎన్‌జిఓ హోమ్ నందు ఎన్‌జిఓ సమాచారం పోస్టర్ ను ప్రదర్శించాలని సభ్యులు రాసిన వ్యాసాలు/ఆర్టికల్స్ ఉంటే ఎన్ జి ఓ సమాచారంకు పంపాలని కోరారు. అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులకు ఈ నెలాఖరు లోపు లేదా అక్టోబర్ మొదటి వారంలో అన్ని తాలూకాల ఓటర్ లిస్టులను అప్రూవ్ చేయించుకొని ఎన్నికలకు వెళ్ళాలని తాలూకాల సహాయ సహకారాలు జిల్లాకు అందించాలని విజ్ఞప్తి చేసారు. కార్యవర్గ సమావేశాలు జనరల్ బాడీ సమావేశాలు జరపాలని ప్రతి తాలూకా యూనిట్ షెడ్యూల్ ప్రకారం జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య కోశాధికారి ప్రసాద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కరుణమ్మ, కృష్ణంరాజు, సతీష్ బాబు, సంయుక్త కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, విజయకుమార్, కృష్ణ కుమార్, సువర్ణ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వర్ణలత, జిల్లా అధ్యక్షులు చిన్నమ్మ, తిరుపతి అడహాక్ సభ్యులు రఘు, లలిత్, చెంచరత్నం, జనార్ధనయ్య, నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణా రెడ్డి, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతోనే గిరిజన యువత ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు

**- చలంచర్ల ఏడుకొండలు మాజీ డిప్యూటీ మేయర్ ఫాల్కన్ సిటీ అమెరికా**
**- గిరిజనుల ఉపాధి అవగాహన సదస్సు**







**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** గిరిపుత్ర ఫౌండేషన్ , యానాది హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పన అవకాశాలపై అవగాహన సదస్సు బివి నగర్ లోని గిరిజన భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికా లోని ఫాల్కన్ సిటీ మాజీ డిప్యూటీ మేయర్, ప్రస్తుత ఎడ్యుకేషన్ బోర్డు ట్రస్టీ చలంచర్ల ఏడుకొండలు పాల్గొన్నారు. ముందుగా ఆయనకు గిరిపుత్ర ఫౌండేషన్ ఫౌండర్ స్రవంతిజయవర్ధన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సభను ఉద్దేశించి స్రవంతిజయవర్ధన్, పోట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజన యువత విద్య,క్రీడలు, రాజకీయం లాంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఇలాంటి మంచి కార్యక్రమాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిరిజనులు గొప్ప మహానుభావులను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని, ఫాల్కన్ సిటీ మాజీ డిప్యూటీ మేయర్ చలంచర్ల ఏడుకొండలుని ప్రత్యక్ష స్ఫూర్తిగా తీసుకొని గిరిజన యువత తమ జీవితాలను మెరుగుపరచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఫాల్కన్ సిటీ మాజీ డిప్యూటీ మేయర్ చలంచర్ల ఏడుకొండలు గారు మాట్లాడుతూ నా జీవితంలో ఎన్నో బాధలు ,అవమానాలు,ఆర్థిక ఇబ్బందులు ఏడుకొని ఈ స్థాయికి చేరానని, నాలాగే మీరు కూడా ఉన్నత శిఖరానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నేను నా జాతికి మేలు చేయాలనే లక్ష్యం తో ఇండియా కి వచ్చి మన గిరిజన యువత తో మమేకమై వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో వచ్చానని తెలిపారు. గిరిజన యువత కసితో, పట్టుదలతో చదువుకోవాలని, వృత్తివిద్యలోను నైపుణ్యం పెంచుకో వాలని, మన చదువుకు ఏది అడ్డురాకూడదని తెలిపారు. పై కార్యక్రమంలో యాకసిరి వెంకటేశ్వ ర్లు, బాపట్ల వేంకటపతి, పులి చెంచయ్య,వేటగిరి సుధాకర్ రావు ,ఈగ రామయ్య ,ఎల్లంపల్లి కృష్ణకు మారి, చేవూరు శ్రీనివాసులు,గందళ్లశ్రీరాములు,మోపూరు వెంకటేశ్వ ర్లు, కొమరగిరి ఆదిశేషయ్య, జయ భారతి హాస్పిటల్ జనరల్ మేనేజర్ మార్నెళ్ల గురుప్రసాద్, గిరిజన యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఎస్ ఆధార్ సెంటర్లో అగ్నిప్రమాదం





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** నెల్లూరు అర్బన్, తాసిల్దార్ ఆఫీస్ కాంపౌండ్‌లో ఉన్న ఎస్ఎంఎస్ ఆధార్ సర్వీస్ సెంటర్ గత రాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఆధార్‌కి సంబంధించిన పరికరాలు ఆహుతి అయిపోయాయి. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు.

## శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి నవరాత్రులకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కావలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని విష్ణాలయంలో సెప్టెంబర్ 22 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించే శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రోత్స వాలకు విచ్చేయవలసి నదిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని వారి స్వర్గమునందు ఆదివారం ఆలయ ఈవో ఆరవ రాధాకృష్ణ, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆహ్వానించడం జరిగింది. తప్పక విచ్చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దగుమాటిని దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## కావలి శివాలయంలో దేవీ నవరాత్రులకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కావలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని శ్రీ దుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (కావలి శివాలయం) నందు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుగు దేవి నవరాత్రి ఉత్స వాలకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారె డ్డిని వారి స్వగృహము నందు ఆదివారం ఆలయ ఈవో ఆరవ రాధాకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ కలిసి ఆహ్వానించడం జరిగింది. తప్పక విచ్చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దగుమాటిని శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీకి త్రాగునీటి పథకానికి

### సంగం వద్ద ఇన్‌టెక్ వెల్ నిర్మాణనికి స్థల పరిశీలన



**సంగం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** సంగం బ్యారేజి వద్ద ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్,పబ్లిక్ హెల్త్ ఈఈ గిరిదర్ బుచ్చిరెడ్డిపాళెం త్రాగునీటి పథకానికి సంబందించి ఇంటెక్ వెల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. నిర్మాణానికి స్థలం అనువుగా ఉందాలేదా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం మ్యాప్ పరిశీలించారు. ఇంటెక్ వెల్ నిర్మాణం పూర్తి అయితే బుచ్చికి నిరంతరంగా త్రాగునీరు అందించ వచ్చునని అధికారులు తెలిపారు. జిల్లాలో గతంలో ఓఎన్‌డమ్ కింద మంజురై ఆగిన కాలువ పూడికతీత పనులు ప్రారంభించి సాగునీటి సరఫరా సవ్యంగా సాగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లస్కర్‌లను నియమించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతులు రాగానే లస్కర్‌ల నియామకం చేపడతామని పేర్కొన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న లస్కర్‌ల జీతాలు సైతం చెల్లిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డీఇ జానకిరామ్‌రెడ్డి, ఏఈ జీవన్.ఇరిగేషన్ డిఈ పెంచలయ్య, ఏఈ వినయ్, కాంట్రాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చల విడిగా పట్టపగలే మట్టితోలకాలు







**కలిగిరి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** అసలే ఆది వారం. అడిగేవారు ఎవరూ లేరు. అడ్డుకునేం దుకు ఎవరూరారు. అందుకే పట్టపగలే దర్జాగా మట్టి తోలుకుంటున్నారు.ఎవరేమనుకుంటే మనకేంటి. మనకు పలుకుబడి ఉందిలే, చెప్పేందుకు కొందరు నాయకులు తమకు ఉన్నారులే వారే చూసుకుంటా రంటూ ఓ స్కూలు యాజమాన్యం ఆదివారం పగలంతా నిరాటంకంగా మట్టితోలుకుంటున్నారు. జెసిబి, టాక్టర్ల యజమాను లుకూడా అంతా వారు చూసుకుంటారంటూ యదేచ్ఛగా మట్టి తోలుతున్నారు. ఇదంతా చూస్తున్న ప్రజలు మాత్రం తమను ఇలా తోలుకోనిస్తారా! పైగ అధికారులుససేమిరా ఒప్పుకోరు. పోలీసుల సవాలక్ష ఆంక్షలంటూ ముక్కున వేలేసుకంటున్నారు. దీనికంతటికీ కలిగిరిలో ఓ పేరులేని నాయకుడు నే చూసుకుంటాలే! అందరికీ నేచెప్పుకుంటాలే, అంటూ ఆ స్కూల్ యాజమాన్యానికి బరోసా ఇవ్వడంతో ఇక తగ్గేదేలా, అంటూ ఆయజమాని పట్టపగలే తమ స్కూలు అవసరాలకు, పరిసరాలకు తగినంత మట్టిని నింపాదిగా తోలుకుంటున్నాడు. అదేమని ఎవరైనా అడిగినా ఆయన చూసుకుంటా డులే అనేస మాదానాలే వినిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరాయన, ఎందుకు అధికారులు కిమ్మనడంలేదు. ఏదైనా ఉంటేఅధికారికంగా చేయాలేగానీ ఎవరికి పడితే వారికి ఎంత కావాలంటే అంతా చెరు వులనుండి తీసుకెళ్తుంటే అధికారులు ఏమిచేస్తున్నట్లు, తమ కెందుకులే అంటూ వదిలేస్తుంటే ఇక తమ ఉద్యోగాలకు ఏమి న్యా యం చేస్తున్నట్లు అంటూ ప్రజ లు ప్ర శ్ని స్తు న్నా రు. ఉన్నతాదికారులైనా ఇలాంటి అధికారులను గుర్తించి ప్రభుత్వ సొమ్ము బద్రంచేసేందుకు తగు శిక్షణ ఇవ్వాలని మరిఒకసారి ఇలాంటివి జరకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సంగం బ్యారేజి వద్ద పెన్నమ్మ పరవళ్ళు

**55 వేల క్యూసిక్కుల నీరు విడుదల**



**సంగం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** సంగం బ్యారేజి వద్ద నుండి 55 వేల క్యూసిక్కుల వరద నీరు అధికారులు కిందికి వదిలి వేస్తున్నారు. సోమశిల కి బారీగా వరద నీరు చేరుతుండడంతో భారీదా వరద నీరు కిందికి వదిలి వేస్తుండడంతో సంగం బ్యారేజి వద్ద పెన్నమ్మ పరవళ్ళు తొక్కుతోంది. సంగం బ్యారేజి వద్ద అధికారులు 50 గేట్లు ఎత్తి 55 వేల క్యూసిక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పెన్నా పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నదిలోకి వెళ్ళరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## విజన్ ఉన్న నాయకుడు మంత్రి నారాయణ

- మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ
- ఉచిత కుట్టు మిషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన అనురాధ
- మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందంటూ వెల్లడి
- థాంక్యూ సీఎం సార్.. నారాయణ సార్ అంటూ అభివాదాలు
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మహిళలు



**నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త -వైద్యం** మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ తెలిపారు. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని తడికల బజార్‌లోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆదివారం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ ఆకస్మికంగా పరిశీలించారు. అంతకు ముందు అనురాధకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిలలతో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధ సమావేశమయ్యారు. శిక్షణ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మిషన్‌పై వారు కుట్టిన వస్త్రాలను పరిశీలించి మెచ్చుకున్నారు. అందరికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో గ్రూపు ఫొటో దిగారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల కిందట ప్రారంభించిన కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. కుట్టు మిషన్ శిక్షణ మూడు నెలలు పూర్తి చేసుకున్న మహిలలకు ప్రభుత్వం కుట్టు మిషన్లను పంపిణీ చేస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని చెప్పారు. శిక్షణ నేర్చుకుంటున్న మహిళలతో ఆమె ఫొటో దిగి అందరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారిలో కలిసిపోయారు. అనంతరం థాంక్యూ సీఎం సార్.. థాంక్యూ నారాయణ సార్ అంటూ స్లోగన్స్ చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మంత్రి నారాయణ విజన్ ఉన్న నాయకుడని మహిళలు తెలిపారు. మహిళలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నందుకు మంత్రి నారాయణకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బాబు, క్లస్టర్ ఇన్‌చార్జి హేమంత్, యూనిట్ ఇనార్జులు, బూత్ కన్వీనర్లు, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణకేంద్రంలో కర్పూరపు వెంకటరత్నమ్మ వర్థంతి



**బిట్రగుంట సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలో లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామ సచివాలయం గ్రామ సర్వేయర్ కర్పూరపు గణేష్ ప్రతిభల తల్లి కర్పూరపు వెంకటరత్నమ్మ వర్థంతి సందర్భంగా ఆదివారం అనాథలకు అన్నదానం పండ్లు స్వీట్లు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గణేష్ ప్రతిమ లు మాట్లాడుతూ ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి భవానిల సేవలు ప్రసంశనీయం అన్నారు తన తల్లి వర్థంతి వేడుకలు ఆదరణకేంద్రంలో అనాథలమధ్య జరుపుకోవడం మా అదృష్టంగా బావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో లింగసముద్రం డిజిటల్ అసిస్టెంట్ ప్రతిభ సచివాలయం ఉద్యోగి వెంకటేష్ తదితరులు పోల్గొన్నారు

## పేదలకు ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు నాయుడు



**కందుకూరు,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి నిజమైన వరంగా మారిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు మొత్తం 20.57 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు గొప్ప వరమని ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులకు కూడా చికిత్స పొందే అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోంది. ప్రజల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సా రెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం లబ్ధిదారులు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డేకు అన్ని శాఖల అధికారుల హాజరు తప్పనిసరి



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరైతే వచ్చిన అర్జీదారులకు తగు పరిష్కారం చూపే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి శాఖ అధికారి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## రక్తదానంతో సాటి మనిషికి సాయం అందించండి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** జనతా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనియాడదగినవని మహిళా పోలీసు స్టేసన్ డీఎస్పీ సీహెచ్ రామారావు అన్నారు. నెల్లూరులోని రెడ్‌క్రాస్‌లో జనతా ఫౌండేషన్ నిర్వాహకులు, న్యాయవాది ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి డీఎస్పీ సీహెచ్ రామారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరిని రామారావు అభినందించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో రక్తదాన శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వెంకట సుబ్బారెడ్డి, ఎస్ఎస్ఎస్ ఫ్రోగ్రాం ఆఫీసర్ నరేంద్ర, నరసింహ, కోటేశ్వరరావు, రాజా, మనోజ్, మురళి, అంకయ్య, భగవాన్, శ్రీనాథ్, మాల్యాద్రి, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లారీల రేషన్ బియ్యం పట్టివేత



**నెల్లూరు క్రైమ్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** ఐదు లారీల్లో తరలించడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యంను నెల్లూరు సివిల్ సప్లై అధికారులు ఆదివారం పట్టుకున్నారు. నగర శివారులోని మూడో మైలు సమీపంలో చెన్నై పోర్టుకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఐదు లారీల రేషన్ బియ్యం జిల్లా సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సి ఎస్ డి టి షేక్ జమీర్ ఇతర సిబ్బంది తమకు వచ్చిన పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. పట్టుకున్న ఐదు లారీలను నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. లారీల్లోని సరుకు పిడిఎస్ బియ్యమా లేదా అనేది సోమవారం ఉదయం పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## 9వ డివిజన్ లో వైఎస్సార్సీపీ బలోపేతం దిశగా అడుగులు

**నెల్లూరు రూరల్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** కుసుమహరిజనవాడ నుంచి పార్టీ కి అండగా సేవలందిస్తామని ముందుకొచ్చిన స్థానిక ప్రజలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు సిటీలో రోజురోజుకీ బలోపేతమవుతున్న వైఎస్ఆర్సిపి నెల్లూరు రాంజీ నగర్ వై సి పి ఆఫీస్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ !! ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని 9 వ డివిజన్ నాయకురాలు ధనూజా రెడ్డి ఆధ్వర్యంలో 9 వ డివిజన్ కుసుమ హరిజనవాడ నుంచి 20 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి పార్టీకి అండగా సేవలందిస్తామని తెలిపారు.

- 9 వ డివిజన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు విజయవంతం చేస్తామని వారు తెలిపారు.
- పార్టీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.
- మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.



## మన హక్కులను మనమే సాధించుకోవాలి బిసి కులాల ఐక్యవేదిక మనుబోలు మండలం

**మనుబోలు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన మనుబోలులోని శ్రీ పద్మావతి కళ్యాణ మండపంలో ఆదివారం నాడు మనుబోలు మండల బిసిలు ఐక్యవేదిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సభ్యులు మాట్లాడుతు అధిక శాతం జనాభాని కలిగి వున్న మన బిసి కులాలకు సంబంధించి మండలంలోని ప్రతి ఒక్కర్ని కలుపుకొని మన సమస్యలను మన హక్కుల ద్వారా మనమే పరిక్షించుకోవాలని , అందుకు తగిన ప్రణాళికలను ఈ సందర్భంగా నిర్ణయించుకున్నారు. గతలో నిర్వహించిన సమావేశం కంటే ఈ సమావేశంలో అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారని , అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో కూడా సమావేశాలు నిర్వహించి ప్రతి బిసి కులస్తుడ్ని కలుపుకొని మన మస్యలు చర్చించుకోని మన హక్కులను కాపాడుకోవాలన్నారు. అనంతరం స్ధానిక కూడలి వద్ద మహాతాహ్మ జ్యోతిరావు పూలే ,సాయిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు చేసుకునేందుకు బిసి కమీటి హాలు భవన నిర్మాణం కోసం తగిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో గ్రామ మరియు మండల బిసి కులస్తులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ఏపిపిఉఎస్ఎమ్ఏ ) ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరు మండల పరిధిలోని నార్త్ మోపూర్ డి ఎస్ ఆర్. కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కావలి నియోజకవర్గం పరిధిలోని ప్రవేట్ పాఠశాలలోని 24 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమొంటోలు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమని వారి శ్రమ వల్లనే విద్యార్థుల భవిష్యత్తు బంగారంగా మారుతుందని ముఖ్య అతిథులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానం మాత్రమే కాకుండా విలువలతో కూడిన బాధ్యతలు నేర్పడంలో వారి పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లూరు మండల ఎంఈఓ రవీంద్రనాథ్. ఏపిపిఉఎస్ఎమ్ఏ స్టేట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.సుబ్బారెడ్డి. ప్రెసిడెంట్ ఎన్. శ్రీధర్. కావలి యూనిట్ అధ్యక్షుడు కె. శివ కుమార్. గౌరవ అధ్యక్షుడు మొహమ్మద్ మజహార్. కార్యదర్శి జె. గోపాల్ రెడ్డి. ట్రెజరర్. కె.వి. రాధాకృష్ణారావు. కావలి నియోజకవర్గం లోని ప్రవేట్. అన్ఎయిడెడ్ స్కూల్లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కలువాయిలో కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కలువాయి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** కలువాయి పట్టణంలోని సరస్వతీ విద్యానికేతన్ స్కూల్ ఆవరణంలో పెళ్ళకూరు చాగణం లలితమ్మ బాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉదయం నుండి మధ్యహ్నం వరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కంటి వైద్యశిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ వారి పర్యవేక్షణలో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో మేనేజింగ్ ట్రస్టు చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారామనాయుడు మాట్లాడుతు ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణులైన అనుభవం గల స్పెషలిస్టు డాక్టర్లు డాక్టర్ శ్రీనాద్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. నెల్లూరు,తిరుపతి జిల్లాలోని ప్రతి మండల కేంద్రాలలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కంటి సమస్యలతో బాధపడే వారు ఈ ఉచిత వైద్యశిబిరాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఉచితంగా మందులు కంటి అద్దాలు అపరేషన్లు చేయించడం జరుగుతుందని అన్నారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో 300 మందికి పరీక్షలను ఉచితంగా నిర్వహించి 100 మందికి ఉచితంగా మందులు పంపిణి 75 మంది రోగులకు ఉచిత కంటి అద్దాలు,80 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఒ కృష్ణాగల్లా, అరవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్, తదితరులు పాల్గొన్నారు.



## ఆ గ్రామము వెళ్లాలంటే ఈ మడుగులో దిగాల్సిందే



**కలిగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :** ఆగ్రామ ము నుండి ఎవ్వరైనా ఊరుదాటి వెళ్లాలంటే ఎవ్వరైనాసరే ఈమొడుగులో దిగి వెళ్లాల్సిందే. ఏవాహనామైనా ఈ నీటి మొడుగులో దిగిపో వాల్సిందే. ప్రతి నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు వందల సంఖ్యలో ప్రజలుతిరిగే రహదారి చినుకుపడితే నీటి గుంట తారౌతుం ది.గ్రామంలో చాలావరకు నీరు ఇక్కడకుచేరి నిలువ ఉంటుంది.కానీ దీనిపై అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోవడంలేదు. కలిగిరిమండలం అనంతపురం గ్రామం రహదారిలో పెద్దనీటిగుంట ఏర్పడింది. ఎన్నోసంవత్సరాలుగా ఇక్కడనీరు చేరి గ్రామస్తులను, పాదచారులను, స్తానికులను ఇబ్బం దులకు గురిచేస్తున్న ఈ నీటి గుంటను ఎవ్వరూ పటించుకోవడంలేదు. దీనితో వానలు పడ్డాయంటే నడుముల లోతునీటిలో దిగిపోవాల్సింది. కొద్ది రోజులు ఇక్కడ నీరు నిలువ ఉంటే దుర్గందమైన వాసన వెదజల్లుతుంది. దీనితో అంటురోగాలు వస్తాయేమోనని స్తానికులు భయాందోలన చెందు తున్నారు. అనంతపురంనుండి అనేక గ్రామాలకు ప్రజలు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఎవ్వరైనాసరే ఇదేరహదారిలో ప్రయాణంచాల్సిందే. ఇక్కడ రహదారి లో నీరు నిలువ ఉంటుంది. ఈనీరు పారుదల లేకపోవడంతో నీరు నిలువ ఉండి కొద్దిరోజులు ఆగితే దుర్గందం వెదజల్లుతుంది. పాదచా రులేకాక రహదారికి ఇరువైపులా కాపురాలు ఉన్నవా రుసైతం ఈ దుర్వాసనతో ఇబ్బందులు పడుతు న్నారు. ఈవిషయమై అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోడంలేదని ఆప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం మొదలవుతున్న తరుణంలో సీజనల్ వ్యాదులు కూడా ప్రబలే సమయంలో ఈలానీరు నిలువ ఉంటే రోగాలు వస్తే దీనికి ఎవరు బాద్యత అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆరోగ్యశాఖ, సంభందిత శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి ప్రజలు పడే బాదలను తెలుసుకోవాలని ప్రజలుకోరుతున్నారు.



## కృష్ణపట్నంలో మెగా వైద్య శిబిరం



**ముత్తుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న పక్షోత్సవాల్లో భాగంగా వైద్య శిబిరాన్ని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఈపూరు శివ ఆధ్వర్యంలో జయభారత్ హాస్పిటల్ సహకారంతో బిజెపి జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు వైద్య చికిత్స చేసి ఉచితంగా మందులు అందజేసారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఈపూర్ శివ మాట్లాడుతూ దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ప్రపంచ దేశానికి గర్వకారణమని ఆయన తెలిపారు. దేశంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కాకుటూరు రవీందర్ రెడ్డి, వేళ్లపాలెం సుబ్రమణ్యంరెడ్డి,ప్రసాద్ అశోక్, గిరి, ప్రసాదుశర్మ, భార్గవ్, విజయ్,శ్రవణ్, వంశీ, సాయి, బిజేపీ మండల అధ్యక్షుడు వేళ్ళపాలెం సంపత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కారం శెట్టి శివరాం ప్రసాద్ శర్మ, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక జిల్లా కోర్ గ్రూపు సభ్యుల ట్రైనింగ్ కార్యక్రమం



**ఉదయగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** జనవిజ్ఞాన నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ భాషా అధ్యక్షతన జనవిజ్ఞాన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా రిసోర్సు కోర్ గ్రూపు సభ్యులకు ప్రస్తుత వాతారవణ పరిస్థితులు మార్పుకు గల కారణాలు అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.బాలకోటేశ్వరరావు ఆపల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వి.చక్రపాణి, డాక్టర్ వివి రమణారెడ్డి, షేక్ ఉస్మాన్ భాషా, షేక్ కరిముల్లా హుస్సేన్, షేక్ ఖాజా నాయబ్ రసూల్, ఏ.ప్రసాద్, ఎం.సుబ్రహ్మణ్యం, షేక్ జిలాని భాషా, డాక్టర్ పి.వేణుగోపాల్, టి.అభిషేక్ పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో గ్రామ స్థాయిలో శాస్త్రీయ దృక్పధాన్ని, శాస్త్రీయ ఆలోచనలను అభివృద్ధి పరచడం జనవిజ్ఞాన వేదిక లక్ష్యమని తెలిపారు.

## ఎమ్మెల్యే చొరువతో పైపులైన్ ఏర్పాటు



**వింజమూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని చంద్రపడియ తొగటపాలెం నందు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరువతో మంచినీటి పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ చెరుకూరి రసూల్ ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పైపులైను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఆదివారం పైపులైనుకు ఏర్పాటు చేశారు. స్థానిక సుగమంచి తిరుపాలు ఇంటి దగ్గర నుంచి సుగమంచి నరసింహులు ఇంటి వరకు సుమారు 220 మీటర్లు దూరంలో ఈ పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 35 కుటుంబాలకు నీటి సమస్య లేకుండా పోతుందన్నారు. భవిష్యత్తులో మరికొన్ని నివాసాలు ఏర్పాటు అయినా ఎలాంటి సమస్య లేకుండా ఈ పైపులైన్ ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అలాగే మండల తెలుగుదేశం పార్టీ కోక్లస్టర్ ఇన్‌చార్జి పాములపాటి మాల్యాద్రి ఈ ప్రాంత తాగునీటి సమస్యను ఇటీవల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ గ్రామాలలో పర్యటించినప్పుడు ఆ ప్రాంతం మహిళలతో కలిసి నీటి సమస్యను ఆయన దృష్టికి తేగా వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాలని సర్పంచ్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఆ మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సమస్య తీరినందున ఆ ప్రాంత నివాసులైన మహిళలు సంతోషంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటినుండి మండలంలో దశరా శరన్నవరాత్రి వేడుకలు



**కలిగిరి,శెప్టంబర్21, ప్రభాతవార్త;** దశరా పండుగను పుస్కరించుకొని కలిగిరిమం డలంలో లో నేటినుండి 9రోజులపాటు అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగనున్నాయి.కలిగిరి శ్రీపర్వత వర్ధినీ సమేత శ్రీరామలింగేశ్వర దేవస్తానంలోనూ, అదేవిదంగా శిద్దనకొండూరు శ్రీ శిద్దేశ్వర స్వామి ఆలయంలోనూ తెల్లపాడు శ్రీబద్ర కాళీ అమ్మవారి ఆలయంలోనూ, కలిగిరిలోని గ్రామ దేవత శ్రీకలిగిరమ్మ ఆలయంలోనూ దశరా వేడుకలు ఘనంగా నిర్వహిం చన్నూరు. ఈసందర్భంగా కలిగిరి శివాల యం పూజారి ఆదిత్యశర్మ మాట్లాడుతూ దశరా వేడుకలు సోమవారం నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 22, సోమవారం శ్రీ బాలా త్రిపురసుం దరిగాను, 23 మంగళవారం శ్రీ గాయిత్రీ దేవిగానూ 24, బుదవారం శ్రీలలితా త్రిపుర సుందరిగా అమ్మవారు దరశన మిస్తార న్నారు. 25,గురువారం శ్రీసరస్వతీ దేవి గానూ,26 శుక్రవారం శ్రీఅన్నపూర్ణదేవిగానూ 27, శనివారం శ్రీ మహాలక్ష్మి దేవిరూపంలో బక్తులకు దర్శనమి స్తారన్నారు.28, ఆదివారం శ్రీరాజరా జేశ్వరిగానూ,29,సోమవారం శ్రీ కాత్యాయినిగానూ, 30 మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా దుర్గా దేవిగానూ, అక్టోబర్1 మహర్నవమి సందర్భంగా శ్రీపర్వత వర్ధినీ దేవి నిజరూపంలో బక్తులకు దర్శనమిస్తారన్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక పూజలు,ప్రత్యేక అలంకారములు, ప్రత్యేక కుంకుమ పూజ, అమ్మవారి పారాయణాలు, బక్తులకు ప్రత్యేక దర్శనాలు,తీర్ద ప్రసాదాలు అందేయడం జరుగుతుందని విరివిగ బక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడుచే మన గాజు గ్లాసు కార్యక్రమం



**ముత్తుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని బండ్లపాలెం గ్రామంలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మన గాజు గ్లాసు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయనతో పాటు ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం బండ్లపాలెంలో పర్యటించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో పవన్ కళ్యాణ్ అభిమాని జనసైనికుడి ఇంట్లో ఒక గాజు గ్లాసు ఉండేలాగా ఈ యొక్క కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు జనసేన పార్టీ మద్దతుదారుడు ఒక పవన్ కళ్యాణ్ వర్గము మాత్రమే ఈ విషయం గుర్తుపెట్టుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలా మన అజెండా పవన్ కళ్యాణ్ జెండా మన జెండా జనసేన జెండా ఇదే ఉద్దేశంతో ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరు కూడా పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ఆయన ఇచ్చే సూచనలను సలహాలను పాటిస్తూ ఆయన తీసుకున్న శాఖలలో మన నియోజకవర్గాల ఏ సమస్యలు ఉండాయో తెలుసుకొని ఆ సమస్యలని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మనమందరం కూడా కలిసి మెలిసి పనిచేయడం కోసం రాబోయే స్థానిక ఎన్నికలలో జనసేన సత్తా చూపించడం కోసం ఈ యొక్క కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి, స్థానిక గ్రామ నాయకులు బోలా అశోక్, సురేష్, ప్రసాద్, రఘురాం, శోభన్, అజయ్, సురేష్, నవీన్, సుమన్, సీనయ్య, శ్రీనివాసులు, పవన్ కుమార్ అండ్ టీం పాల్గొన్నారు.

## సాహిత్య మూర్తి గురజాడను అందరు స్మరించుకోవాలి



**కావలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త:** సాహిత్య మూర్తి గురజాడ అప్పారావును అందరూ స్పందిం చుకోవాలని తెలుగు జ్ఞానపీఠం అధ్యక్షులు డాక్టర్ జిల్లా శ్రీని వా సులు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డిలు తెలియ జేశా రు. గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా కావలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన కళ్యాణ మండపం లో ఆదివారం తెలుగు ధ్యానపీఠం ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి స్మరించు కోవ డం జరిగింది.ఈ కార్యక్రమంలో మాలకొండ రెడ్డి మాట్లాడారు నవయుగ వైతాళికుడు తెలుగు సాహిత్య వేగుచుక్క గురజాడ అప్పారావు తెలుగు నేలపై జన్మించడం తెలుగువారు చేసుకున్న అదృష్టమని తెలియజేశారు.తెలుగులో మొట్టమొదటి కథానిక దిద్దుబాటు, కన్యాశుల్కం నాటకం,నాటక చరిత్రలో ఒక సామాజిక చైతన్య దీపిక ఇలా అనేక సాహిత్య ప్రక్రియలను వ్యవహార భాష ఆవశ్యకతను తెలుగువారికి తెలియజెప్పిన మహోన్నతుడు గురజాడ అప్పారావు అన్నారు.సాహిత్య మూర్తి గురజాడ అలాంటి వారిని ప్రతి తెలుగు వారు ముఖ్యంగా యువత,మేధావులు సాహితివేతలు మహిళలు స్మరించుకోవాలని కొని ఆడారు.చివరగా దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా అంటూనే దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలు రచనలు ఈ తెలుగు నేలకు ఆదర్శ మార్గాలు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాపూరి సుబ్బారావు,మహిళలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాలు మరువలేని



**కొడవలూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాలు, మరువలేనివి ఈరోజు ఆయన స్ఫూర్తిదాయంతో దళితులు స్వచ్ఛందంగా అన్ని విధాలుగా ముందుకు వెళుతున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన పుణ్యబలం అని జై భీమ్ నాయకులు అధ్యక్షులు పేర్కొన్నారు. సంగం శరణం గచ్ఛామి, హైదరాబాద్ వారిచే అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సాంస్క ృతిక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొడవలూరు మండలం కొత్త వంగల్లు గ్రామంలో అంబేద్కర్ సాంస్క ృతిక ప్రదర్శన కార్యక్రమం చేయటం నిర్వహించడంతో పరిసర ప్రాంతా నుండి దళిత నాయకులు హాజరవ్వడం జరిగింది వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంత సంతోషకరమైన విషయం అని కొనియాడారు. అనంతరం కొద్దిసేపు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చ మధుసూదన్, రమణయ్య, సర్పంచ్ ఆమవరపు సింధు, ఎంపిటిసి ప్రసాదు, దాసరి ప్రభుదానం, రత్నం, జగన్నాటి మహేష్, జ్యోతి సుమన్, కృపారావు, జైరాజ్,దళితులు పాల్గొన్నారు.

## వైభవం అన్నదానం



**కోవూరు,సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరులోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం మహాలయ అమావాస్య పర్వదినాన్ని పరస్కరించుకుని భక్తుల సహకారంతో భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు మాట్లాడుతూ ఇటువంటి పర్వ దినం నాడు అన్నదానం చేస్తే మంచిదని దీనికి సంబంధించిన ఉభయకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మారితేనే మీ బతుకులు బాగుపడతాయి



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కేడీలుగా, అనుమానితులుగా, నేరస్తులుగా రికార్డులుకెక్కిన వారు ఇకనైనా తీరు మార్చుకోవాలని హెడ్ కానిస్టేబుల్ రషీద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకైనా ఇటువంటి నేర చరిత్ర కలిగిన వారు బుద్దిగా మసులుకుని మారితేనే మీ బతుకులు బాగుపడతాయన్నారు.

## దేశ ఆత్మగౌరవం, మేధోసంపదను మోదీ తాకట్టుపెట్టారు సంజయ్ కుమార్




**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావితరాల భవిష్యత్తును, భారత మేధోసంపదను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదేళ్ల క్రితం నుంచే తాకట్టు పెట్టారని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. రూరల్ కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, మోదీ అధికారంలోకి రాగానే ప్రణాళికా సంఘం వంటి జాతీయ ప్రణాళికా వ్యవస్థను తొలగించి, నీతి ఆయోగ్ పేరుతో దేశ ఆర్థిక ప్రగతిని నీరుగార్చారు. కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ముతో ఐఐటీల్లో, ప్రముఖ మెడికల్ కాలేజీల్లో, రీసెర్చ్ సెంటర్లలో చదివి వచ్చిన ప్రతిభావంతులను దేశాభివృద్ధికి వినియోగించకుండా, విదేశాలకు తరలించే విధానాలు బీజేపీ నేతల ప్రత్యేకతగా మారాయి" అని మండిపడ్డారు. ప్రపంచంలో ఏ దేశ నాయకుడు ఇలా ప్రవర్తించరని, మోదీ మాత్రం వనరులు, సంపద, ప్రాచీన సంస్కృతి ఉన్న భారతదేశాన్ని ముందుచూపు లేని విధానాలతో వెనక్కి నెట్టారని అన్నారు. అమెరికా వాణిజ్య సుంకాలు, హెచ్1బి వీసా ఫీజుల పెంపు దేశానికి కొత్త తలనొప్పిగా మారాయని, ఇప్పుడు ఇతర దేశాలపై ఆధారపడటం మనకు శత్రువుగా మారిందని చెప్పడం మోదీ బలహీనతను చూపిస్తోందని దుయ్యబట్టారు. చైనా ఉత్పత్తులు తగలబెట్టమని నినాదాలు చేసిన బీజేపీ నేతలే నేడు చైనాతో వాణిజ్యం పెరిగిందని చప్పట్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆగస్టు నెలలో భారత్–చైనా వాణిజ్యం 10.9 బిలియన్ డాలర్లు చైనాకు అనుకూలంగా ఉండటం ఆర్థిక వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. మోదీ పదవిలోకి వచ్చిన తర్వాతే వేలాది భారతీయులు స్వచ్ఛందంగా పౌరసత్వాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అమెరికాలో గ్రీన్‌కార్డ్‌ల కోసం 11 లక్షల మంది క్యూలో నిలబడటం మోదీ వైఫల్యానికి మరో ఉదాహరణ. స్వదేశానికి రావాలని ప్రయాణికులు విమానం ఎక్కి కూర్చున్నా, ట్రంప్ ప్రకటన విన్నాక దిగిపోవాలని వేడుకోవడం – భారతీయుల మనసులో దేశంపై విశ్వాసం ఎంత దెబ్బతిన్నదో చూపిస్తుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చెప్పినట్లే మోదీ బలహీన ప్రధాని అనే వ్యాఖ్యలో తప్పే లేదని సంజయ్ స్పష్టం చేశారు. మేక్ ఇన్ ఇండియా పథకం పేరుకే మిగిలిందని, చదువుకున్న యువతకు నిజంగా ఉపాధి కల్పించే విధంగా మోదీ కళ్ళు తెరుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుధీర్, రూరల్ మల్లికార్జున్ రెడ్డి, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 23న వైఎస్ఆర్‌సిపి విస్తృత సమావేశం



**అనంతసాగరం ,సెప్టెంబరు21,ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సిపి ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 23న నియోజకవర్గ కార్యకర్తల విస్తృతసాయి సమావేశం జరుగుతుందని అనంతసాగరం మండల వైసిపికన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రఎడ్డి అధ్యక్షతన ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌లో మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈసమావేశానికి మండలంలోని మండల కమిటీ సభ్యులు, నాయకులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి కోరారు.

## రోడ్డు ప్రమదంలో వ్యక్తి మృతి



**దగదర్తి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన ఉప్పలపాడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకి రోడ్డు ప్రమాదం జరిగింది. మళ్లీ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంటి నుండి పని మీద టూ వీలర్ బైక్ మీద బయటకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. అతనికి సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని, ఉప్పలపాడు గ్రామానికి చెందిన వాడని గ్రామ ప్రజలు చెబుతున్నారు. దగదర్తి పోలీసులు కథనం మేరకు ఏదో బలమైన వాహనమే ఢీకొట్టిందని చెప్తున్నారు. ఎస్సై జంపని కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజాసేవే మన కర్తవ్యం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని 9వ డివిజన్ ప్రాంతంలో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరి శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ పుట్టిన రోజు పురష్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు భాజాపా కార్యకర్తలు, నాయకులు దేశవ్యాప్తంగా వారివారి ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ, సాహిత్య సామాజిక, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ, సాహిత్య సామాజిక క్రీడలు, ఇతర రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులకు సన్మానం లాంటివే కాకుండా ఇతర సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ రోజు మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చల్లగుండ్ల సాయి ప్రసాద్, కొండయ్య, చెంచయ్య, దామోదర్, అజయ్, సాగర్, హరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగుమాటిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ



**కావలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఏపిఎస్ ఆర్టీసి కావలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన దేవరకొండ శ్రీనివాసులు మరియు యూనియన్ నాయకులు తో ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికుల, సిబ్బంది సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన దేవరకొండ శ్రీనివాసులను అభినందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కి పూల మొక్కను అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## నేటి నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ది వారి వీధిలో వెలసి ఉన్న శ్రీరామలింగ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 10 రోజుల పాటు దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కోవూరు దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిచ్చిక మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి భువనగిరి మల్లికార్జున రావు తెలిపారు. సోమవారం కలశస్థాపనతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ మేరకు ఆలయాన్ని విద్యుదీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు.

## నేటి నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం

**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ప్రదాన రహదారిలో వెలసి ఉన్న శ్రీనాగవరపమ్మ దేవస్థానంలో సోమవారందసరా ఉత్సవాల సందర్భంగా కలసస్థాపనతో ఈ ఉత్సవాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ నిర్వాహకులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారుఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారుఈ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.















## వీరి చలపతికి రిమాండ్



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** మాజీ డిసిఎంఎస్ చైర్మన్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావును శనివారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం విధితమే. 2023లో పొడలూరు మండలం నార్త్ రాజుపాలెం కు చెందిన టిడిపి నాయకుడు కరకటి మల్లికార్జున ఇంట్లోకి చొరబడి ధ్వంసం చేసి అతనిపై దాడి చేసిన ఘటనలో వీరి చలపతితో పాటు మరి కొందరిపై అప్పట్లోనే కొడవలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పట్లో వైసీపీ అధికారంలో ఉండడంతో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించి చలపతిని అరెస్టు చేయలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటి కేసును తిరగతోడారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరి చలపతితో పాటు ఉదయ భాస్కర్, సురేష్, దాసులతో పాటు మరొక వ్యక్తిని ఆదివారం ఉదయం కొడవలూరు పోలీసులు వైద్య పరీక్షలు చేయించి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. ఆయన 14 రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించారు. అనంతరం వారందరిని జిల్లా కేంద్ర కరగారానికి తరలించారు. శనివారం రాత్రి వీరి చలపతిని అదుపులోకి తీసుకుని ఆదివారం ఉదయం వరకు నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. వీరి చలపతిని కలిసి ఎందుకు పలువురు వైసిపి సీనియర్ నాయకులు ప్రయత్నించినప్పటికీ పోలీసులు కొద్దిమందికి అనుమతి ఇచ్చారు.

## మహిళల స్వీయ రక్షణ కోసం కరాటే

### - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి





**నెల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త -వైద్యం** ప్రస్తుత తరుణంలో మహిళలు, విద్యార్థినులు తమను తాము రక్షించుకునేందుకు కరాటే వంటి విద్యలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా విద్యార్థినీలు స్వీయ రక్షణతో శారీరక మానసిక దృఢత్వం కోసం ఇటువంటి పోటీలు దోహదపడతాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 52వ డివిజన్ రంగ నాయకులు పేట నందు గల సోమిశెట్టి వారి కళ్యాణ మండపంలో జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ 2025 కార్యక్రమంలో భాగంగా కెన్షిటోరియా కరాటే నేషనల్ లెవల్ ఫిట్నెస్ ఆఫన ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా మహిళలకు నేటి సమాజంలో స్వీయ రక్షణ కోసం కరాటే వంటి విద్యలు అవసరమన్నారు. మహిళలు తమపై జరుగుతున్న అత్యాచారాల నుండి వారిని వారు కాపాడుకోవడానికి వ్యక్తిగత రక్షణ కోసం కరాటే దోహదపడుతుందన్నారు. ఆ దిశగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున బాలికలు కరాటే ఛాంపియన్ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. కరాటే మాస్టర్లు నిర్వాహకులు పెద్ద సంఖ్యలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో మగబిడ్డ మృతి

### - డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే పురిటి బిడ్డ మృతి అంటూ బంధువుల ఆందోళన



**ఉదయగిరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నందు అప్పుడే పుట్టిన బిడ్డ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా బంధువుల వివరాలు మేరకు సీతారాంపురం మండలం బసినేనిపల్లి ఏసీ నగర్‌కు చెందిన మంజుల పురిటి నొప్పులతో శనివారం ఆసుపత్రిలో చేరింది. శనివారం రాత్రి 12 గంటలకు పురిటి నొప్పులు ఆమెకు ఎక్కువ అవ్వడంతో డాక్టర్‌ను పిలిచినా రాలేదని అక్కడ ఉన్న నర్సులు డెలివరీ చేశారు. అనంతరం డాక్టర్ వచ్చి బిడ్డను పరిశీలించగా ఆ బిడ్డకు హార్ట్ బీట్ తక్కువగా ఉండడంతో సీపీఆర్ చేసినప్పటికి మృతి చెందిందని తెలిపారు. అనంతరం ఆ బిడ్డ డాక్టర్ నిర్లక్ష్యం వల్లే బిడ్డ చనిపోయిందని తల్లి ఆందోళన చేశారు. వైద్యశాల ముందు ఉద్రిక్తత నెలకొంది. డాక్టర్ సకాలంలో స్పందించి ఉంటే బిడ్డ బ్రతికి ఉండేదని వారు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది హుటా హుటీన వైద్యశాలకు చేరుకుని వారి బందువులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

## హోం మంత్రి వంగలపూడి అనిత ని మర్యాదపూర్వ కలిసిన గోచపాతల మోషే



**కందుకూరు,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు నివాసంలో ఆదివారం నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు , ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , టంగుటూరు మండలం ఐ టి డి పి ప్రధాన కార్యదర్శి పొనుగోటి చక్రవర్తి , ఏసుపోగు యోహాను , చాట్ల సంతోష్ తదితరులు ఉన్నారు

## జనసేన పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో గెలిచిన వార్డు సభ్యులకు ఎటువంటి న్యాయం చేయలేదని, వారి సమస్యలు కూడా కనీస పరిష్కారానికి నోచుకోకపోతే కూటమి ప్రభుత్వంలో జనసేన నేత పవన్‌కళ్యాణ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారని, ఇందుకు నిరదర్శనగా పాటూరుకు చెందిన 6,7 వార్డుల సభ్యులు ప్రసాద్, రాధ ఇరువురు జనసేన పార్టీలో చేరారని జనసేన నేత సీహెచ్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డు సభ్యులు ఇరువురు జనసేన పార్టీలో చేరి ఆ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత చేరికలు ఉంటాయన్నారు. జనసేన పార్టీ ఉండేది ప్రజల కోసమే అని, ప్రజలకు మంచి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ప్రసాద్ మాట్లాడుతూ 2009 సంవత్సరంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేశామని, నేడు అదే స్ఫూర్తితో జనసేన పార్టీలో అందరితో కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ నుంచి జనసేనలో చేరిన వారందరికీ జనసేన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండలాధ్యక్షుడు అల్తాఫ్, తన్మయ్, జనసైనికులు శ్రీకాంత్ , నాని, రఘు, పవన్, మహేష్, తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో సోమవారం నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు ఆలూరు అనిల్‌కుమార్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## చెట్లను పరిరక్షించిన బూదల్ల రాఘవరెడ్డి



**చేజర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్ల బోడిపాడు రహదారి మద్య చెట్లను పరిరక్షించే కార్యక్రమానికి స్దానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు సొసైటీ అద్యక్షులు బూదల్ల వీర రాఘవరెడ్డి శ్రీకారం చుట్టారు. గతంలో ఆయన సొంత ఖర్చులతో రహదారికి ఇరువైపులా చెట్లను నాటించి వాటి పర్యవేక్షణలో భాగంగా ఆదివారం ఈ చెట్లను పెరుగుదలకు చుట్టుపక్కల అడ్డుగా ఉన్న పిచ్చి చెట్లను జెసిబి సహాయంతో తొలగించి పర్యవేక్షణ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర,స్వచ్ఛంధ్ర కార్యక్రమాలు ప్రవేశపెట్టి చెట్టను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పలువురు బూదల్ల వీర రాఘవరెడ్డిని అభినందిస్తున్నారు.

## డబ్బులు అడిగినందుకు రాయితో దాడి



**కావలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** డబ్బులు తీసుకుని ఎంతో కాలమైనా డబ్బులు ఇవ్వమని అడిగినందుకు కావలి పుచ్చలపల్లి వారి వీధికి చెందిన ఇండ్ల శ్రీనివాసులను రాయితో దాడి చేసిన సంఘటన రుద్రకోట వద్ద ఆది వారం జరిగింది. బాధితుడు ఇండ్ల శ్రీనివాసులు సమాచారం మేరకు కావలి పట్టణానికి చెందిన దామిశెట్టి పూర్ణ చంద్రరావు గత కొంతకాలం క్రితం తన వద్ద డబ్బులు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఎన్నిసార్లు అడిగినా దాటవేస్తూ కాలం గడుపుతున్నాడని తెలియ జేశారు.కావలి రూరల్ మండలం రుద్రకోట సాయిబాబా డాబా వద్ద డబ్బులను అడగడం జరిగిందని తెలియజేశారు. డబ్బులు అడిగినందుకు పూర్ణచంద్రరావు ఆయన అనుచరుడైన శ్రీరాములు నన్ను కింద పడవేసి రాళ్లతో దాడి చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ దాడిలో తలకి బలమైన గాయం కావడం జరిగిందని తెలియజేశారు. బాధితుడు శ్రీనివాసులు కావలి ఏరియా వైద్యశాల నందు చికిత్స పొందుతున్నాడు.

## విద్యార్ధి నీటి గుంటలో పడి మృతి



**వెంకటాచలం,సెప్టెంబర్ 21,ప్రభాత వార్త:** విద్యార్థి నీటి గుంటుల పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోనే ఇడమేపల్లి పంచాయితీలోనే పలుకూరు వారి పాలెం లో ఆదివారం చోటి చేసుకుంది. పలుకూరు వారి పాలెం గ్రామానికి చెందిన చల్లా పద్మమ్మ కుమారుడు శశాంక్(13) నెల్లూరులోని కేఎన్ఆర్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం పలుకూరి వారి పాలెం లోనే చెరువు వద్ద ఉన్న నీటి గుంటలో స్నేహితులతో కలిసి దిగాడు. గుంట లోతుగా ఉండడంతో ఈత రాకపోవడంతో ఊపిరాడికా గుంటలో మునిగి మృతి చెందాడు. అప్పటివరకు అందరితో హాయిగా సంతోషంగా ఆడిన విద్యార్థి ఒక్కసారి నీటి గుంటలో పడి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు రోదనలు వినిపించాయి.

## వేడుకగా శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి వేడుకలు



**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవస్దానంలో ఈనెల 22 వ తేది నుండి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నట్లు ఆలయ అధ్యక్షులు బండారు వేణుగోపాల్ శ్రేష్ఠి తెలిపారు. సోమవారం కలశస్దాపనతో శరన్న వ రాత్రి వేడుకలు ప్రారంభం కానున్నాయి. 23 వతేది శ్రీరాజరాజేశ్వరీదేవి అంలకారం, 24 వ తేది అన్నపూర్ణ అలంకారం, 25వ తేది భవానీ అలంకారం, 26 వ తేది గాయత్రిదేవి అలంకారం, 27 కాత్యాయని దేవి అలంకారం, 28న మహాలక్ష్మి అలంకారం,29న సరస్వతీ దేవి అలంకారం,30 వ తేది మహిషాసురమర్దిని అలంకారం, అక్టోబర్ 1 వ తేది మోహిని అలంకారం, 2 వ తేది విజయదశిమి 3 వ తేది ఏకాదశి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు .దేవస్దానం పాలక వర్గ సభ్యులు గౌరవ అద్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకటశేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, అద్యక్షులు బండారు వేణుగోపాల్,ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, కార్యదర్శి సరాబు వెంకటనాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్,బల్లాని వెంకటరామయ్య, కోశాధికారి అమర్తలూరు రాజా రమేష్, ఉపకోశాధికారి సరాబు నాగేంద్ర ప్రసాద్ ,కమీటి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు.

## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి శరన్నవరాత్రి వేడుకలు 22 నుండి ప్రారంభం



**బుచ్చి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షి తాయి శరన్నవరాత్రి వేడుకలు ఈనెల 22 న కలశస్దాపనతో ప్రారంభం కానున్నట్లు ఆలయ ఇఒ ఆర్వ భూమి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 22 వ తేది కలశస్దాపన,23 వ తేది శ్రీత్రిపురాంబిక దేవి అలంకారం,24 వ తేది రక్తభీజ వధ అలంకారం,25 వ తేది మధుకైటభ వద అలంకారం, 26 రాజరాజేశ్వరీ దేవి అలంకారం, 27 వ తేది భండాసురవద అలంకారం,28 వతేది మహాలక్ష్మీ అలంకారం, 29 వ తేది సరస్వతీ అలంకారం, 30 వ తేది దుర్గాదేవి అలంకారం, అక్టోబర్ 1 వ తేది మహిషాసురమర్దని అలంకారం, 2 వ తేది విజయదశిమి శమీపూజ ,అశ్వవాహనసేవ, ఏకాంతసేవ ,శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్బంగా ప్రతి రోజు 7 గంటలకు ఉచిత ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో 22 నుండి శరన్నవరాత్రి వేడుకలు

**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో 22 నుండి శరన్నవరాత్రి వేడుకలు వేడుగగా జరగనున్నాయి. అక్టోబర్ 4 వ తేది వరకు ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరుతాయి. ఈనెల 22 వ తేది శివశక్తి బాల త్రిపుర సుందరి అలంకారం, 23 వ తేది జ్ఞానశక్తి అలంకారం, 24 వ తేది జ్ఞానశక్తి భవానీ అలంకారం, 25 వ తేది రాజరాజేశ్వరీ అలంకారం 26 వతేది అన్నపూర్ణ అలంకారం,27 వ తేది కాళీకా శక్తి,28 మహాలక్ష్మి అలంకారం, 29 సరస్వతీ అలంకారం, 30 వ తేది మహిషాసుర మర్దని, అక్టోబర్ 1న దేవి హామం 2 వతేది విజయదశిమి కన్యకాపరమేశ్వరీ అలంకారం, 3 వ తేది వసంతోత్సవం, 4 వ తేది శనివారం సాయింత్రం కలశ తీర్ద వినియోగం. ఉత్సవాలను కమీటి వారు పర్యవేక్షించను న్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

